# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 2, అక్టోబర్ 2025


రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి

# ఉద్యోగులు కృషి చేయాలి

- రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి
- 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి
- కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలి
- సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశం



నస్పూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త

రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులు కృషి చేయాలని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ ఆదేశించారు. రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తుచేశారు. బొగ్గు బ్లాకులు, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పని చేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరం అన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.


# అనర్పల్లి వాగుపై వంతెన నిర్మించాలి

వంతెన నిర్మించే వరకు స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తాం : గిరిజన గ్రామస్తుల తీర్మానం



కెరమెరి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అనర్పల్లి వాగుపై వంతెన నిర్మాణం ప్రారంభమయ్యే వరకు స్థానిక ఎన్నికలు బహిష్కరిస్తాం అని కరంజివాడ, అందుగూడ, గోండుగూడ గ్రామస్తుల తీర్మానం బుధవారం రోజున తీర్మానం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులు గళం ఎత్తారు ప్రకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. వీరికి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మద్దతు తెలిపారు. ఎన్నికల బహిష్కరణ జరిగితినే అంతేనా నిర్మాణం జరుగుతుందని ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోవాలని గిరిజన గ్రామాలు కోరుతున్నారు. ఇటీవల శవాన్ని దాటించడానికి కూడా తీవ్ర అవస్థలు పడటం జరిగింది. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవించాల్సిందే రోగులను దాటించడానికి నానా అవస్థలు పడుతూ ప్రాణాంతక సాహసాలు చేస్తూ దాటించాల్సిన పరిస్థితి నెలకొంది. 2లో..



ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

☆ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త

వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మిగతా 2లో..

# నగదు పట్టివేత

దిలావర్పూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త

సరైన పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో తరలిస్తున్న నగదు స్వాధీనం తీసుకున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. దిలావర్పూర్ మండల కేంద్రంలోని టోల్‌గేట్ వద్ద స్థానిక ఎన్నికల నేపథ్యంలో వాహన మిగతా 2లో..






సమిష్టి కృషితో వార్షిక

# ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

* శ్రీరాంపూర్ ఏరియాలో 65 శాతం ఉత్పత్తి

* శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

నస్పూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త

ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషితో 2025-26 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో సెప్టెంబర్ నెల ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ నెలలో ఆర్.కె 5 గని 100 శాతం, ఆర్.కె 7 గని 100 శాతం, ఆర్.కె న్యూటెక్ గని 122 శాతం, ఎస్సార్పీ 1 గని 90 శాతం, ఎస్సార్పీ 3,3ఏ గని 75, మిగతా 2లో..

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్‌పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని



లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షోల వద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పండుగకు ముందుగా రేషన్

**సారంగాపూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని రేషన్ దుకాణలలో బియ్యం దసరా పండుగ ఉన్నందున ప్రభుత్వం సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని రేషన్ బియ్యాన్ని ముందుగానే రేషన్ షాపులన్నింటికీ చేరే విధంగా చూసుకుంది. అక్టోబర్ నెలలో ఇవ్వాల్సినటువంటి బియ్యాన్ని పండుగను దృష్టిలో ఉంచుకొని ఒకటో తారీకు రోజే ఇవ్వడం జరిగింది. బియ్యంతో పాటు ప్రభుత్వ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని సత్యమని బియ్యం బ్యాగులను కూడా అందించడం జరిగింది. రేషన్ డీలర్లు తమకు ఆరు నెలల నుండి కమిషన్ రానందున ఈనెల రేషన్ నిలిపివేస్తామని అనుకున్నారు, కానీ పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమ్మెకు పోకుండ పండుగ అని గ్రహించి పేద ప్రజలకు బియ్యాన్ని అందిస్తున్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్‌బిఐ మెసెంజర్‌కు జ్ఞాపిక అందజేత

**సారంగాపూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని కౌట్ల (బి) ఎస్‌బిఐ శాఖలో గత తొమ్మిది సంవత్సరాల నుండి మెసెంజర్‌గా విధులు నిర్వహించి నిర్మల్ తన్వి శాఖకు బదిలీపై వెళ్తున్న మడి నర్సయ్య గారికి కౌట్ల (బి) ఎస్‌బిఐ సి.ఎస్.పి. నిర్వాహకులు ఆర్మూర్ శ్రీనివాస్ మరియు వాళ్ల సోదరులు జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గౌని నవీన్ కుమార్, నగదు అధికారి డొంకేశ్వర రామకృష్ణ, హౌస్‌కీపర్ అడ్డిగ శరత్, కొత్తపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగం సాధించిన సాయి కమల్‌కు సన్మానం

**బోథ్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన కరిపె మల్లేష్, కర్పే రేవతి కుమారుడు సాయికమల్‌ను, తల్లిదండ్రులను బుధవారం బోథ్ వంజరి సంఘం సభ్యులు శాలువతో సన్మానించారు. ఇటీవలే గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీ ఉద్యోగం సాధించిన కరిపే సాయి కమల్‌ను వారి సంఘ సభ్యులు, కులస్తులు అభినందిచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్పే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కానుకంటి రమేష్, ప్రధానకార్యదర్శి రాజు, కార్యదర్శి కర్పే మల్లేష, కోశాధికారి దోనగిరి చరణ్, సంఘ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.



## బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కీలక నేతలు

**ఆసిఫాబాద్, అక్టోబర్1, ప్రభాతవార్త**

బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కారణంగానే ఇతర పార్టీ నేతలు తమ పార్టీలో చేరుతున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలోనార్నూర్ మండలం చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవ చేయాలన్నా, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందాలన్న బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని, అందుకే అధికార పార్టీ నాయకులు కూడా బీఆర్‌ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు. చేరిన నాయకులందరికీ పార్టీలో సరైన గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి, నార్నూర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనర్పల్లి వాగుపై వంతెన నిర్మించాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర ఏర్పడినంక కూడా వంతెన నిర్మాణం కలగాన్నె మిగిలిపోతుందని గిరిజన గ్రామా ప్రజలు వాపోతున్నారు. గ్రామాల అభివృద్ధి దేవుడు ఎరుగు కనీసం మౌలిక వసతులకు సైతం నోచుకుని పరిస్థితి ఏర్పడింది. ఈసారైనా ప్రభుత్వం స్పందిస్తుందో లేదో వేచి చూడాలని గిరిజన గ్రామాల చిరకాల స్వప్నం వంతెన నిర్మాణం పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత

(మొదటిపేజీ తరువాయి)

తనిఖీలు చేపట్టగా.. ఠాకూర్ తరుణ్ అనే వ్యక్తిమోటర్ సైకిల్ మీద నిర్మల్ నుండి బైంసాకు 3 లక్షల 50 వేల రూపాయలతో వెళ్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. సరైన ధృవపత్రాలు లేకుండా నగదును సరఫరా చేసినందుకు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సమిష్టి కృషితో వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఐకే1ఏ గని 77 శాతం ఉత్పత్తితో భూగర్భ గనులు 92 శాతం ఉత్పత్తి సాధించాయని, ఎస్సార్పీ ఓసిపి 2 42 శాతం, ఐకే ఓసీపీ 90 శాతం ఉత్పత్తితో శ్రీరాంపూర్ ఏరియాలో 65 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని తెలిపారు. గత నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో 20 రోజులు కురిసిన వర్షాలతో 380 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని, అధిక వర్షాల కారణంగా ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి ఆటంకం కలిగిందని, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని, ఎస్సార్పీ ఓసిపి 2, ఐకె ఓసీపీలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్సార్పీ ఓసిపి 2 నుంచి రెండు ఓబీఆర్ కంపెనీలు తప్పుకున్నాయని, సంస్థ ఉద్యోగులతో ఓబీ, బొగ్గు ఉత్పత్తి చేసి, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు 3821 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు జారీ చేసినట్లు, 190 అండర్ గ్రౌండ్, 240 సర్ఫేస్ మాస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్ ఉద్యోగులకు జనరల్ మజ్దూర్ పదోన్నతి కల్పిస్తామని చెప్పారు. అనారోగ్య పరిస్థితుల్లో చికిత్సకు ఇబ్బంది కలగకుండా రిటైర్డ్ ఉద్యోగులు తమ మెడికల్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడి) రాజన్న, సీనియర్ పిఓ పి. కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ సంచాలకులుగా సురేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**ఆసిఫాబాద్, సెప్టెంబర్1, ప్రభాతవార్త**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కార్యనిర్వాహక సంచాలకులుగా సురేష్ కుమార్ బుధవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు అందజేశారు. గతంలో కార్యనిర్వాహక సంచాకులుగా విధులు నిర్వహించిన సజీవన్ పదవి విరమణ చేసిన విషయం విధితమే.



## దుర్గామాత పూజకు హాజరైన ఎమ్మెల్యే, ఎంపీ

**బోథ్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలోనీ బుధవారం దుర్గాదేవినీ దర్శించుకున్న బోథ్ శాసనసభ్యుడు అనిల్ జాదవ్, ఎంపీ గోడం నగేష్. ఈ సందర్భంగా నాయకులను గ్రామానికి చెందిన మహిళలు పూలు, హారతులు బంజారా సంప్రదాయాలు, సాంస్కృతిక నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పల్సి తాండ సోను మాతలతో కలిసి ఎమ్మెల్యే యజ్ఞ కార్యక్రమం ప్రత్యేక పూజలో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం ఆటపాటలతో ఆకట్టుకున్న మహిళలు చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్..

**నేరడిగొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



మండలంలోని కుమారి గ్రామంలో నిర్వహించిన దుర్గాదేవి సేవ సమితి ఉత్సవాలలో భాగంగా బోథ్ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ బుధవారం దుర్గామాత మండపాలను దర్శించుకున్నారు. పూజకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పూలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో నైవేద్యం సమర్పించి నగరా భోజనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ అర్చన



**బజార్‌హత్నూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పులాజి బాబా కాలనీలో కొలువుదీరిన దుర్గామాత మండపం వద్ద కుంకుమ అర్చన అట్టహాసంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులాజి బాబా కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద బుధవారం పండితులు రాజు మహారాజ్ గిరితో కుంకుమ అర్చన, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరి పైన ఉండాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ సామ్రాట్ యూత్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని చిర్రకుంట గ్రామంలో బుధవారం భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనాలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కోలాటం, దాండియా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. నిమర్జనం సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ అరిగిల మల్లికార్జున్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గొల్ల, ప్రముఖులు పాల్గొని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మామడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

నవరాత్రి ఉత్సవల్లో భాగంగా మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో బుధవారం రోజున యువ సేన యూత్ ఆధ్వర్యంలో భక్తులు యువతీ యువకులు శుభయాత్రగా కోలాటలతో, డప్పుల్లా చప్పుడుతో డీజే ముందు నృత్యాలు చేస్తూ మహిళాలు మంగళహారతులతో, భక్తులు భజన చేస్తూ దుర్గామాత నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి నిర్వాహకులు, అర్చకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ యజమానిని కోల్పోయి అనాధగా మిగిలిన ఆరుగురు పిల్లలు

**లింగాపూర్, అక్టోబర్ 1,ప్రభాతవార్త**



మండలంలోని లొద్దిగూడ గ్రామపంచాయతీ పరిధిలోనీ ఉన్న మోడీగూడ గ్రామానికి చెందిన కనక భీమ్రావు (49) బుధవారం రోజున అనారోగ్యంతో మరణించారు. మృతునికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2023 సంవత్సరంలో మృతుని భార్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. 2024 సంవత్సరంలో పెద్ద కూతురు సైతం అనారోగ్యంతో మరణించడం జరిగింది. పిల్లల తల్లి మరణించినప్పటి నుండి కుటుంబ పెద్ద దిక్కుగా తండ్రి పిల్లలను పోషిస్తుండేవాడు. తండ్రి మరణంతో పిల్లలు అనాధాలుగా మిగిలారని గ్రామస్తులు కన్నీటి పర్వతమయ్యారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పెద్ద మనసుతో ఈ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి పిల్లలకు మనోధైర్యం కల్పించాలని, ఆదుకోవాలని గ్రామస్తులు తోడసం భగవంతురావు (పటేల్), కోవ లచ్చు, కుమ్ర రామచందర్, అత్రం యేజు తదితరులు కోరుతున్నారు.

## భీమ్ వర్ధంతి సభకు సీఎంను ఆహ్వానించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**కెరమెరి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ఈనెల నిర్వహించనున్న ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ వర్ధంతి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జి పటేల్ కొమరం భీం మనమడు సోనేరావులు ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వక కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కమిటీ సభ్యులు ఐటిడిఏ నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు జోడేఘాట్ మీటింగ్ స్థలంలో షెడ్డు మంజూరు చేయాలని రోడ్డు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కేరిమిరి మాజీ ఎంపీపీ పేందూర్ మోతిరామ్ జైనుర్ ఎఎంసి చైర్మన్ కుడుమత విశ్వనాథ్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**బోథ్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



సోనాల మండలం కోట కే గ్రామానికి చెందిన పలువురు యువకులు తుల అరుణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని యువకులు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల పోతన్న, కరిసే పోతన్న, బత్తుల రమేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు

**- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్‌లైన్ నెంబర్‌లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు

**రెబ్బెన, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో కొలకొల్పిన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు శ్రీ మహంకాళీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పదవరోజు శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారిని దర్శించడానికి వేలాది భక్తులు తరలివచ్చారు. చుట్టుపక్కల నుండే కాకుండా పక్క జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి ఆలయ ఆస్థాన అర్చకులు పూసాల మహేష్ శా ఆధ్వర్యంలో మహా చండీయాగం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అనంతరం ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్ సుకన్య దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

**వేమనపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. కొన్ని గ్రామాలలో సోమవారం, మంగళవారం రోజులలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బుధవారం ముల్కలపేట గ్రామంలో బిసి వాడలో మహిళలు, యువతులు అంతా ఒకచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో అత్యంత భక్తిశ్రద్ధతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మను ప్రాణహిత నదిలో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలందరూ ఒక్క చోటుకే చేరి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

